



19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్ధిపేట

గురువారం 01 జనవరి 2026


# నూతనోత్సవం.... కొత్త సంవత్సరం

2
0
2
6

**...సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస**

2026 నూతన నంవత్సరాన్ని వురన్కరించుకుని బుధవారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో, నూతనోత్సాహం కొత్త సంవత్సరం వర్ధిల్లాలి, ఇండియన్ యూనిటీ, చిత్రాలను అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికి కొత్త యాడాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం బీదల బాధలు, నిరుద్యోగ సమస్యలను పారద్రోలి, యుతరం కొంగ్రొత్త నైపుణ్యాలతో ప్రపంచ నలుమూలలా ఐక్యత శాంతి అభివృద్ధి జీవనోపాదిలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. "ఇండియన్ యూనిటీ" భిన్నత్వంలో ఏకత్వం, మన సంస్కృతి వారసత్వం, మనఅందరి ఐకమత్యమే భారతజాతికి , మహాబలం, ప్రవంచ దేశాలకు స్ఫూర్తి దాయకం అని చెప్పారు.నూతన .




మిగతా 2 లో..

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామో దరాజ నరసింహ మాట్లా డుతూ"నూతన సంవ త్సరం జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉంది. గ్రామీణ నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందేలా పథకాలు అమలు చేస్తున్నాం. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు నింపాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మిరుదొడ్డి , మేజర్ న్యూస**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి బుధవారం రోజున తనిఖీ చేసి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఓపి చాలా మంది చూశారని అభినందించారు.

మిగతా 2 లో..

# ఓటర్ల మ్యాపింగ్ వారం లోపు పూర్తి చేయాలి

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు,

మిగతా 2 లో..

## 9 చెరువుల నుంచి పంటలకు

# సాగునీరు అందించేందుకు నిర్ణయం

## సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల దృశ్య వనదుర్గ ప్రాజెక్టు ఆయకట్ట పరిధిలో నీళ్లు విడుదల ఉండదు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మీనీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం నాడు జరిగిన ఇరిగేషన్ అడ్వైజరి బోర్డ్, సాగునీటి శాఖ అధికారుల తో సమావేశంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రబి 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో గల 500 ఎకరములకు పై బడి ఆయకట్టు ఉన్న 9 చెరువుల నుండి పంటలకు నీరు విడుదలకై చర్చించి నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ తెలిపారు.ఇందుకుగాను తొమ్మిది చెరువులు పెద్ద చెరువు కొముటూరు మెదక్,హైదర్ చెరువు నార్లాపూర్ గ్రామం నిజాంపేట్ మండల్ యరావూ చెరువు నర్సాపూర్, దేవతల చెరువు వెల్దుర్తి ,హల్దీ వావ్ ప్రాజెక్టు హకీంపేట్ గ్రామం వెల్దుర్తి మండల్ ,పెద్ద చెరువు అంబాజీపేట గ్రామం చిన్న శంకరంపేట మండలం,మసానుపల్లి చెరువు కుసంగి, టేక్మాల్ మండల్,పెద్ద చెరువు చిన్న చెరువు టేక్మాల్ మండల్ ,పెద్ద చెరువు తూప్రాన్ లలోనీ ఆయకట్టు పరిధిలో గల 4,200 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయబడుతుందన్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి ఘన్ పూర్ ఆయకట్ట పరిధిలోని కుల్చారం మండలం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎప్పుడు లాగే ఈ సంవత్సరం కూడా ఘనపూర్



మిగతా 2 లో..

# గ్రేటర్ బొల్లారం పోలీస్ స్టేషన్ తొలగించొద్దు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పోలీస్ స్టేషన్ ను అమీన్ పూర్ లో మెర్జ్ చేయవద్దని గ్రేటర్ బొల్లారం డివిజన్ ప్రజలు

మిగతా 2 లో..


# రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యవినోద సమ్మేళనం:

## కొత్తలాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంగ్లీష్ మూవీ ప్రదర్శనకు శ్రీకారం

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**



జిల్లాలో మండల రిసోర్స్ సెంటర్లకు అందించిన ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్‌లను వినియోగిస్తూ జిల్లాలో మొట్టమొదటిసారిగా కొత్లాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం రాత్రి విద్యార్థినులకు ఇంగ్లీష్ మూవీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై విద్యార్థినులతో కలిసి సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా ఈ రెసిడెన్షియల్ పాఠశాలలోనే సినిమా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు వినోదంతో పాటు ప్రేరణాత్మక, స్ఫూర్తిదాయకమైన సినిమాలను స్క్రీన్ ద్వారా చూపించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ విధానంతో జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సినిమాలు కేవలం వినోదానికే కాకుండా, వాటి ద్వారా నీతి, విలువలు, మంచి నిర్ణయాలు నేర్చుకోవాలని విద్యార్థినులకు సూచించారు. చూసి మర్చిపోకుండా, చూసిన దానినుంచి స్ఫూర్తి పొందేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ భాషల సినిమాలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ విధంగా భాషలను అర్థం చేసుకొని, ఆయా భాషలపై విద్యార్థులకు పట్టు సాధించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరికీ కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## ఖేడ్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్ ప్రతినిధి.**

నూతన సంవత్సరం సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ"నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. పాడి పంటలతో రైతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ కొత్త సంవత్సరం ప్రజలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

## డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ను సన్మానించిన బిజెపి నాయకులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డి.ప్రదీప్ కుమార్ ను బొల్లారం డివిజన్ బిజెపి నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా సన్మానించారు. ప్రజలందరి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు టి.మేఘన రవీందర్ రెడ్డి, యశ్వంత్, శ్రీకాంత్ చారి, అఖిల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ పోరాన్ని సన్మానించిన వెలుగు సిసి చోటే మియా:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రమైన కొల్చారంకేంద్రంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన సర్పంచ్ దేవన్నగారి శేఖర్ ఉపసర్పంచ్ గోపి వార్డు మెంబర్లు వనమాల శ్రీధర్ గడ్డం యాదగిరి ఎర్రోళ్ల శీను తదితరులను సన్మానించిన వెలుగు సిసి చోటే మియా అనంతరం ఎలక్షన్ నేపథ్యంలో పంపిణీ ఆగిపోయిన చీదలని కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్ మరియు ఉప సర్పంచ్ గోపి వార్డు మెంబర్లు వనమాల శ్రీధర్ గడ్డం యాదగిరి ఎర్రోళ్ల శ్రీను చేతుల మీదు గా కొల్చారం గ్రామస్తులకు చీరలను పంపిణీ చేశారు.

## నూతనోత్సవం.... కొత్త సంవత్సరం

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సరం భారతదేశం లో జరుగుతున్న చెడు పరిణామాలను అధిగమించి, అందరి హృదయాలలో సంతోషాల మురిపాలు నింపాలని శాంతిభద్రతలు సహజీవనం ఐక్యత వెల్లివిరియాలని అన్నారు. నూతనోత్సవాల తెలంగాణ ప్రపంచానికి మార్గదర్శనం కావాలని తెలిపారు .ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, ఎండి రహీం తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రతిఒక్కరికి తెలియజేశారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ అనుమతి లేనిదే మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది వరకు ఎవరు కూడా సెలవు తీసుకోకూడదని ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అందించిన సెలవులు మాత్రం ప్రతి సిబ్బంది వినియోగించుకోవాలని లేనియెడల జీతంలో కోత విధించాలని మెడికల్ ఆఫీసర్ ని ఆదేశించారు. ఫార్మాసి గదిలో మందులను తనికి చేశారు. ఆయా సీజన్ లకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని కాలం చెల్లిన మందులు వాడకూడదని ఫార్మాసిస్ట్ ను ఆదేశించారు. ల్యాబ్ గదిని పరిశీలిస్తూ పరీక్షల వివరాలు ఆరా తీశారు. పరీక్షలు నిర్వహించడానికి అన్ని పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ ను ఆదేశించారు. పి ఎచ్ సి వచ్చే రోజులకు మెరుగైన వైద్యం అందించాలని గర్భిణీ మహిళలను నేల వారిగా మానిటర్ చేసి ప్రభుత్వ దవాఖానలో ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను సిబ్బందిని ఆదేశించారు.

## 9 చెరువుల నుంచి పంటలకు సాగునీరు అందించేందుకు నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి..)

ఆయకట్టుకు నీళ్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్లు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల దృశ్య వనదుర్గ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోగల నాలుగు మండలలు పాపన్నపేట్, కొల్చారం, మెదక్, హవేలీ ఘనపూర్, లలో గల ఆయకట్టుకు ఈ రబి 2025- 2026 కు గాను నీటి విడుదల చేయలేకపోతున్నామని తెలిపారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మతులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి, భవిష్యత్తులో సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నందున ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు గమనించి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

## ఓటర్ల మ్యాపింగ్ వారం లోపు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ మ్యాపింగ్ పురోగతి, భూభారతి దరఖాస్తుల స్థితిగతులనుసమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,బి ఎల్వోలు, బిఎల్వో సూపర్వైజర్ల సమన్వయంతో ఫీల్డ్ స్థాయిలో ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు. ఏ ఈ ఆర్ ఓ వారిగా రోజువారీ పురోగతి నివేదికలు తీసుకొని రెగ్యులర్‌గా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. జాప్యం జరగకుండా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని తహసిల్దార్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. పూర్తి పారదర్శకంగా భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 7 వ బ్లాక్ లో శంకుస్థాపన కు విచ్చేస్తున్న కార్పొరేటర్ పెద్ద ఎత్తున మంగళ వాయిద్యాలతో, డప్పు చప్పుళ్లతో,మంగళ హారతులతో,టపాసులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికి ఘనంగా సన్మానించి బస్తీలో ఆహ్వానించి,సుమారు 36.65 లక్షలతో కూడిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు స్థానిక బస్తీ వాసులు, మహిళలు, నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.బస్తి లో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన కార్పొరేటర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బస్తీలో ఉన్న మహిళలు,వాసులు హర్షం వ్యక్తం చేశారు.వారితో గారెల శ్రీశైలం ముదిరాజ్,బైకన్ నవీన్ యాదవ్,బైకన్ సాయిలు యాదవ్,ఆలూరి లక్ష్మి నారాయణ,ఏర్కల శంకర్,సిఎం మల్లేష్,కరికి యాదయ్య,మన్నె వెంకటేష్,హబీబ్ భాయ్,నవీన్ గౌడ్,అంజయ్య,మల్లేష్,ప్రవీణ్,రాజు,సుధాకర్,షేక్ అమన్, భిక్షపతి,పీటర్ జైపాల్,కాసాల వీరేశం, ఆలూరి అంజమ్మ,బైకన్ వనజ,మల్లేష్,బికే శ్రీనివాస్,సుంకు స్వామి,రవి, నాగభూషణం, శేఖర్, మల్లేశం,మన్నె రాములు, లలిత, నందేష్, సంతోష్ గౌడ్,రవి గౌడ్ తదితరులు.


# గీతంలో రక్తదాన శిబిరం

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహణ140 మంది రక్తదానం



**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం (31-12-2025న) రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ అధ్యాపక, విద్యార్థి సమన్వయకర్తలతో కలిసి, గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు 140 మంది విద్యార్థి స్వచ్ఛంద సేవకులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని, రక్తదానం చేశారు. దాతలకు ఎన్టీఆర్ ట్రస్టు ప్రశంసా పత్రాలను ప్రదానం చేయడంతో పాటు రిఫ్రెష్ మెంట్లను కూడా అందజేసింది.ఇటువంటి నిస్వార్ధ చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా ఇతరులు ముందుకొచ్చి సమాజ హితానికి దోహదపడేలా ప్రేరేపిస్తాయని నిర్వాహకులు విద్యార్థుల దాతృత్వాన్ని ప్రశంసించారు. రక్తదానం నిజంగా ప్రాణదానం వంటిదని, ఇది వ్యక్తులను, సమాజాన్ని బలోపేతం చేసే ఒక నిస్వార్థమైన చర్యగా వారు అభివర్ణించారు.






# అంగన్వాడి సెంటర్లలో నూతన సంవత్సర వేడుకలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల పరిధిలోని చర్ల గోపులారంమల్కాపూర్ అంగన్వాడి సెంటర్‌లో అంగన్వాడి టీచర్లు పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి పిల్లలకు చాక్లెట్లు పంచుతూ ఆనందంగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో గోపులారం ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ అనసూయ ఆయా నిర్మల అంగన్వాడి పిల్లల తల్లులు అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు.

# మొగుడంపల్లి మండలంలోనీ వివిధ పాఠశాలల ఆకస్మిక తనిఖీలు చేసినా జిల్లా అధికారులు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

ప్రాథమిక పాఠశాల ఖాశీజమల్ పూర్ మరియు గోడిగ్యార్ పల్లి పాఠశాలలో బుధవారం నాడు జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు, జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, జిల్లా టీం మెంబర్స్ యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు, ఎఫ్, ఎల్, ఎన్. సి. సి. ఇ. పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్న భోజనశీ, టాయిలెట్స్, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు రికార్డులను, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, తరగతి టీ,ఎల్,యం లకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. వివిధ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగులో కొంతమంది విద్యార్థులు ధారాళంగా చదవడం, గణితం లో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు సంతృప్తి వ్యక్తపరిచారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు, తరగతి గదిలో టీ,ఎల్,ఎమ్ ప్రదర్శించి, హ్యాండ్ బుక్ ను ఉపయోగించి బోధించాలని, తాగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులు, మిత్రులకు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేవుడు ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉండి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గడిచిన కాలం అంతా ప్రజలను కాచి కాపాడినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా కోరుకుంటున్నానని వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో

# న్యూ ఇయర్ వేడుకలు

### పిల్లల ఉత్సాహంతో కళకళలాడిన ప్రాంగణం.




**పటాన్ చెరు మేజర్ న్యూస్.....**

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కార్యక్రమాలతో వేడుకలను మరింత రంజుగా మార్చారు. చిన్నారుల నృత్యాలు, పాటలు, నూతన సంవత్సరం సందేశాలతో కూడిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి విద్యార్థి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చే సందర్భమని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ తెలిపారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించడమే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రతి విద్యార్థికి విజయం, ఆరోగ్యం, ఆనందాన్ని తీసుకురావాలని ఆశిస్తూ, తల్లిదండ్రుల సహకారంతో పిల్లల భవిష్యత్తును మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని బెలూన్లు, అలంకరణలతో అందంగా ముస్తాబు చేయగా, కేక్ కట్ చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో విజయం, ఆనందం, మంచి విద్యను తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని పిల్లల ప్రదర్శనలను ఆస్వాదించారు. మొత్తంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ న్యూ ఇయర్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.



## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి**

జహీరాబాద్, మేజర్ న్యూస్ నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా మండల ప్రజలకు, గ్రామస్తులకు రాయిపల్లి (డి) గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు నింపాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.






## శంషోద్దీన్ పూర్ గ్రామంలో మురికి కాలువలు శుభ్రం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని శంషోద్దీన్ పూర్ గ్రామంలో బుధవారం నాడు గత 6 నెలల నుండి జామ్ అయిన డ్రైనేజీ కాలువలను దగ్గరుండి కూడికతీత పనులు చేయించిన శంషోద్దీన్ పూర్ గ్రామ సర్పంచ్ నరేష్. మండలోని శంషోద్దీన్ పూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా పూడికతీత పనులు జరగక గ్రామంలోని డ్రైనేజీ కాలువలు వ్యర్థాలతో నిండికుపోయి పలు చోట్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన ఎర్రోళ్ల నరేష్ కుమార్ గ్రామంలోని డ్రైనేజీ కాల్వలను దగ్గరుండి పూడికతీత పనులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సమస్యను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తామని, పెద్ద సమస్యలు ఏవైనా ఉంటే అధికారులు, మరియు మాజీ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను గ్రామ ప్రజలతో కలిసి సమిష్టిగా పరిష్కరించుకుంటామని తెలియజేశారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులు, మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేవుడు ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉండి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గడిచిన కాలం అంతా ప్రజలను కాచి కాపాడినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా కోరుకుంటున్నానని వారు తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన పెద్ద గోపులారం గ్రామ సర్పంచ్

**మునిపల్లి మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పెద్ద గోపులారం గ్రామ సర్పంచ్ బుడ్డ మల్లేశం బుధవారం నాడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్ణం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా ఎన్నికైన మల్లేశంను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు విరించి అందించేందుకు కృషి చేయాలన్నారు.

## కిష్టం కుంట చెరువు కాలువ పై నిర్మాణం పిర్యాదు చేసినా పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

జిన్నారం మేజిర్ న్యూస్:

పట్టపగలే అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం పిర్యాదు అందుకున్న ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేయడంతో కబ్జాదారులు బరితెగించి నిర్మాణాలు చేపడుతున్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని కిష్టం కుంట చివరి నాలా పై ఇంటి నిర్మాణం జరుగుతోందని ఇప్పటికే ఇరిగేషన్, అప్పటి మున్సిపల్ అధికారులకు స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. పిర్యాదు అందుకున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో అలసత్వం చేయడంతో నిర్మాణం పనులు పూర్తి అయ్యాయి. భారీ వర్షాల సమయంలో ఇప్పటికే ఆ ప్రాంతం ముంపుకు గురౌతోంది. ఇలాంటి దశలో నాలా కబ్జాకు గురికావడం వల్ల తీవ్ర ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.






## నిమ్జ్ భూములను పరిశీలించిన జేసీ

న్యాల్కల్, సూర్య మేజిర్ న్యూస్

' సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం న్యాంతాబాద్,రేజింతల్ గ్రామాల్లోని నిమ్జ్ భూములను మంగళవారం అడిషనల్ కలెక్టర్ మాధురి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షిలు పరిశీలించారు. ఈ సందర్భంగా నిమ్జ్ లో ఎంత భూమి ఎంత భూమి తీసుకున్నారు.. ఇప్పటి వరకు రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అంటూ సంబంధిత అధికారులను వారు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, తహసీల్దార్ ప్రభులు, డిప్యూటీ ఎమ్మార్వో రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

సంగారెడ్డి సూర్య మేజిర్ న్యూస్



నూతన సంవత్సరం సందర్భంగా సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కొత్త సంవత్సరం సంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ శుభప్రదంగా, విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్ప మహా పడి పూజపూజ



జయా–గుణ., దత్తు, జగ్గారెడ్డి, నిర్మలప్రతీ ఏటా డిసెంబర్ 31 న జగ్గారెడ్డి స్వగృహం లో ఆనవాయితీగా సత్యనారాయణ స్వామి కథ, అయ్యప్ప మహా పడి పూజపెద్ద ఎత్తున పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు, నాయకులు, కార్యకర్తలు సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్... సంగారెడ్డి పట్టణం లోని రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి స్వగృహం లో సత్యనారాయణ కథ, అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా జరిగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతీ ఏటా డిసెంబర్ 31 న ఆనవాయితీగా ఈ పూజలను జగ్గారెడ్డి నిర్వహిస్తుంటారు. ప్రతీఏడు మాదిరిగానే ఈ సారి సైతం ఈ పూజలు కన్నుల పండుగ గా జరిగాయి. ఉదయం 10 గంటలకు సత్యనారాయణ స్వామి కథ తో ప్రారంభమయ్యే ఈ పూజ కార్యక్రమాల్లో మధ్యాహ్నము అయ్యప్ప పూజ, సాయంత్రం మొదలుకుని అర్ధరాత్రి వరకు మహా పడి పూజా కార్యక్రమాలు ఉంటాయి. ఈసారి ప్రత్యేకంగా మధ్యాహ్నము యోగిని పుష్పార్చన, రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ భజన బృందాల చే ఏర్పాటు చేసిన భజనలు భక్తులను అలరించాయి. ఈ పూజా కార్యక్రమాల్లో నిర్మల జగ్గారెడ్డి కుమార్తె , అల్లుడు జయా– గుణ లతో పాటు కుమారుడు దత్తుపాల్గొన్నారు.




## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

జహీరాబాద్ మేజిర్ న్యూస్ :

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంకు స్వాగతం పలుకుతూ ప్రజలందరు సుభిష్టంగా ఉండాలని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, అనాధికారులకు, నాయకులు, యువతకు 2026వ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో జీవితాల్లో కొంత అవకాశాలు నింపాలని ఆ భగవంతుని దివేనలు ఎల్లప్పుడు ఉండాలని కొరుకుంటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.






## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య

రాయికోడ్ ,సూర్య మేజిర్ న్యూస్

రాయికోడ్ మండలం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేవుడు ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉండి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గడిచిన కాలం అంతా ప్రజలను కాచి కాపాడినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజలకు మరిన్ని సంక్షేమా కార్యక్రమాలు ప్రవేశపెట్టి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా కోరుకుంటున్నానని వారు తెలిపారు.

సూర్య
www.suryaa.com
గురువారం 01 జనవరి 2026

## నుతన సర్పంచ్ లకు ఉప సర్పంచు లకు ఘనంగా ఆత్మీయ సన్మానం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్





రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులకు రాష్ట్ర వైద్యఆరోగ్య,శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో బుధవారం నాడు నల్లంపల్లి చౌరస్తా లోని ఎస్ఎస్ పాటిల్ ఫంక్షన్ హాల్ సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొంది జిల్లా,రాష్ట్ర నాయకుల వరకు రాయికోడ్ మండలం పేరు మారుమ్రోగేల అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు, అలాగే గెలుపొందిన వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులకు అభినందిస్తూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ చేరువయ్యేలా కృషి చేయాలని తెలిపారు.

## రామాయంపేటలో ప్రజా వేదిక.

రామాయంపేట, మేజర్ న్యూస్




ఉపాధి హామీ పనుల అవకతవకలపై బుధవారం రామాయంపేట ఎంపీడీవో ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించారు. మండల పరిధిలోనీ అన్ని గ్రామ పంచాయతీల వారీగా. డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు నేతృత్వంలో విచారణ జరిగింది. పలుచోట్ల జరిగిన పనులు అక్రమాలపై ఫీల్ అసిస్టెంట్ నుంచి 11వేల రూపాయలు రికవరీ చేశారు. అలాగే 18వేల జరిమానా పడింది. ఉపాధి కూలీల పనుల కొలతలు,ఇతర అవకతవకలపై టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ లతో ఈ వేదిక కొనసాగింది. దీనిలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి లతోపాటు ఎంపీడీవో సాజీలుద్దిన్, హెచ్.ఆర్ రాజేందర్ రెడ్డి, అన్ని గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం

తూప్రాన్, మేజర్ న్యూస్



తుఫాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, పౌర స్వేచ్ఛలు, సమానత్వ సూత్రాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశ్యంతో తూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని చట్టబద్ధంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిష్టాపూర్ గ్రామస్థులకు, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 16 ప్రకారం సమానత్వ హక్కు, వివక్ష నిరోధ నిబంధనలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వారి చట్టబద్ధ హక్కులు, వాటి అమలు విధానాలపై సవివరమైన అవగాహన కల్పించబడింది.అలాగే పౌర హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదు నమోదు విధానం, సంబంధిత రెవెన్యూ, పోలీసు శాఖల బాధ్యతలు, చట్టపరమైన రక్షణ చర్యలపై ప్రజలకు వివరించారు. ప్రతి పౌరుడు తనకు కల్పించిన హక్కులను తెలుసుకుని, చట్ట పరిధిలో వాటి సాధనకు ముందుకు రావాల్సిన బాధ్యత ఉందని తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు, ఉప సర్పంచ్ బక్కనీ రవీందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## డ్రైనేజీ పైప్ లైన్ పనులు పరిశీలించిన వర్క్ ఇన్స్పెక్టర్

జిన్నారం మేజర్ న్యూస్:



గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజీపల్లి గ్రామంలో కొనసాగుతున్న డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్, స్థానిక గ్రామస్తుల తో కలిసి బుధవారం పరిశీలించారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారం నిమిత్తం చేపట్టిన పనులు దాదాపు 60 శాతం పూర్తి కావచ్చాయని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి కెమికల్ కుంట డ్రైనేజీ లైన్ సాయి కమిటీ కాలనీ వరకు పనులు అనుసంధానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సాయి కౌంటీ కాలనీ అధ్యక్షుడు సుధాకర్, అనుదీప్, మహేష్, రియస్, సాయి కమిటీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పాపన్నపేట మేజర్ న్యూస్:





ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామంలోగల కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులు, విత్తనాల స్టాక్ వివరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఎరువుల నాణ్యత, నిల్వ విధానం, విక్రయ ధరలు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఉన్నాయా లేదా అన్న అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఎరువులు సకాలంలో అందించాలని, అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందొద్దనీ,రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందన్నారుజిల్లాలో ఉన్న అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు. అక్టోబర్ 2025బిజనవరి 26 సంవత్సరానికి మన జిల్లాకు 12,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుందని రాష్ట్రానికి ప్రతి పాదనాలు పంపామన్నారు.డిసెంబర్ 30 నాటికి మెదక్ జిల్లాకు 12663 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందను తెలిపారు.8000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు ఇప్పటివరకు కొనుగోలు చేయడం కూడా జరిగిందనీ, ఇంకా జిల్లాలో 4000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. జిల్లాలో మన అవసరానికి మించి యూరియా జనవరి కి కూడా రాబోతుందనీ రైతులు గమనించాలన్నారు.రైతులు యూరియా దొరకదేమోనని ఆందోళన చెందవలసిన అవసరం లేదనీ అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్ రావును సన్మానించిన మాజీ జెడ్పిటిసి

జిన్నారం మేజర్ న్యూస్:

బొల్లారం బి ఆర్ ఎస్ నాయకులు బుధవారం నగరంలోని మాజీ మంత్రి హరీష్ రావు ను కలిశారు. జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి ,మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డిలు హరీష్ రావు శాసనసభ ఉపనేతగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నియమించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానం చేశారు. హరీష్ రావు లాంటి గొప్ప నాయకుడికి పార్టీ ఫ్లోర్ లీడర్ బాధ్యతలు అప్పగించడం హర్షించదగిన విషయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్లు సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సతీష్, బీరప్ప యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

భారతి నగర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ శ్రీ వి. రవి కిరణ్ రెడ్డి నిర్వహించగా, ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆధర్శ్ రెడ్డి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతి కాలనీ నుంచి ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే విధుల పర్యవేక్షణ, పనుల సమన్వయం, సమయపాలన బాధ్యతలు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సూపర్వైజర్లను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆధర్శ్ రెడ్డి “పారిశుద్ధ్య కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తే, సూపర్వైజర్లు మొత్తం వ్యవస్థను సమన్వయం చేస్తూ విధులు సక్రమంగా జరిగేలా చూస్తున్నారు. నగర పరిశుభ్రతలో ఇద్దరి పాత్ర కీలకం” అని అన్నారు. కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి మాట్లాడుతూ, పారిశుద్ధ్య సిబ్బంది, సూపర్వైజర్ల సేవలకు గౌరవం ఇవ్వడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో, శ్రీమతి సత్యవతి నిర్వహణలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎల్ఐజీ కాలనీ అధ్యక్షుడు శ్రీ యాదగిరి రెడ్డి , డైరెక్టర్లు లక్ష్మణ్ , సామ్యూల్ జాన్ , మాజీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి బీఆర్ఎస్ యూత్ సర్కిల్ అధ్యక్షుడు నరసింహ యూత్ నాయకులు మహేష్ , విజయ్ రాజు పారిశుద్ధ్య సూపర్వైజర్ కేశవ్ పారిశుద్ధ్య సిబ్బంది అనిల్ గారు, జిలానీ సవిత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికులు మరియు సూపర్వైజర్ల సేవలను గుర్తించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచినట్లు నాయకులు తెలిపారు.

## హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన తొంట కృష్ణకాంత్



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును రామచంద్రాపురం డివిజన్ కు చెందిన బీఆర్ఎస్వీ సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాసనసభలో భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్ష ఉపనేతగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్) గా నియమితులైన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుని తొంట కృష్ణకాంత్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 112 బీఆర్ఎస్వీ డివిజన్ ప్రెసిడెంట్ శ్రవణ్ యాదవ్, ప్రమోద్, సురేష్, జావేద్ లు శుభాకాంక్షలు తెలిపారు.ద

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తహసిల్దార్ అశోక్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ నూతన సంవత్సర సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరం ముగిసి కొత్త సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ రైతులకు ఎలాంటి భూ సంబంధిత సమస్యలు ఎదురుకాకుండా ఈ ఏడాది రెవెన్యూ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించేలా పనిచేస్తామని ఆయన తెలిపారు. భూ వివాదాలు, పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో నేడు ముసాయిదా

# మున్సిపల్ ఓటర్ జాబితా ప్రదర్శన

### తూప్రాన్ ఆర్టీవో జయ చంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి






**తూప్రాన్ మేజర్ న్యూస్**

అక్టోబర్ 1, 2025 న కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన అసెంబ్లీ ఓటరు జాబితాను ప్రాతిపదికగా తీసుకొని, రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం మున్సిపల్ ఓటర్ జాబితాను వార్డు వారీగా విభజించి, తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించిన ముసాయిదా మున్సిపల్ ఓటర్ జాబితాను రేపు అనగా జనవరి 1, 2026 న ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించనున్నట్లు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ రోజు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, వార్డ్ వారిగా తయారు చేస్తున్న ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో కలిసి పరిశీలించి, సిబ్బంది కి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 16 వార్డులకు సంబంధించి 32 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ స్టేషన్ వారీగా ఈ ముసాయిదా ఓటర్ జాబితాను ఉంచి, ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో కొత్త ఓటర్ల నమోదు గానీ, ఉన్న ఓటర్ల పేర్ల తొలగింపు గానీ జరగదని స్పష్టం చేశారు. అయితే, వార్డు వారీగా జరిగిన విభజనలో ఒక వార్డుకు చెందిన ఓటరు పేరు వేరే వార్డులో నమోదై ఉంటే, అటువంటి అంశాలపై మాత్రమే అభ్యంతరాలు స్వీకరించి, సంబంధిత విచారణ అనంతరం అవసరమైన సవరణలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలన్నింటినీ పరిశీలించిన తరువాత, తుది మున్సిపల్ ఓటర్ జాబితాను జనవరి 10, 2026 న ప్రదర్శించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు =ఞా జయ చంద్రా రెడ్డి తెలిపారు.

## రామాయంపేటలో ప్రజా వేదిక.

**రామాయంపేట, మేజర్ న్యూస్**




ఉపాధి హామీ పనుల అవకతవకలపై బుధవారం రామాయంపేట ఎంపీడీవో ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించారు. మండల పరిధిలోనీ అన్ని గ్రామ పంచాయతీల వారీగా. డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు నేతృత్వంలో విచారణ జరిగింది. పలుచోట్ల జరిగిన పనులు అక్రమాలపై ఫీల్ అసిస్టెంట్ నుంచి 11వేల రూపాయలు రికవరీ చేశారు. అలాగే 18వేల జరిమానా పడింది. ఉపాధి కూలీల పనుల కొలతలు,ఇతర అవకతవకలపై టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ లతో ఈ వేదిక కొనసాగింది. దీనిలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి లతోపాటు ఎంపీడీవో సాజీలుద్దిన్, హెచ్.ఆర్ రాజేందర్ రెడ్డి, అన్ని గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.













## పైప్ లైన్ పనులను విస్తరించాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి

**జిన్నారం మేజర్ న్యూస్:**



అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ను బొల్లారం డివిజన్ నాయకులు,స్థానికులు బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అమృత్ స్కీం లో భాగంగా కుడి కుంట వద్ద చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను దామర చెరువు అవుట్ లైట్ వరకు వేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను విజ్ఞప్తి చేశారు. తద్వారా మురికి నీటి వాసన రాకుండా ఉంటుందని స్థానికులు అన్నారు. కార్యక్రమంలో బొల్లారం డివిజన్ నాయకులు, శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు భరత్ చారి , శ్రీకాంత్ చారి, గోవింద్ రెడ్డి, కాంగ్రెస్ గ్రేటర్ బొల్లారం అధ్యక్షులు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శ్యాం కుమార్, కాంగ్రెస్ నాయకులు మచ్చ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వలిమా వేడుకల్లో పాల్గొన్న వై.నరోత్తమ్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని గోరి ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ మహ్మద్ లుక్మాన్ కుమారుని వివాహ వలిమా వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వలిమా వేడుకల్లో వై.తరుణ్,పాత్రి కేయులు అక్తర్ హుస్సేన్, మహ్మద్ ఇక్బాల్ అహ్మద్, చెంగల్ జైపాల్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి తాగు నీరు అందిస్తా..!

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

కోహిర్ మండల పరిధిలోని గురుజువాడ గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం చెడిపోయిన మూడు బోర్లను మరమ్మతులు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమకు 5సంవత్సరాలు గ్రామానికి సేవ చేయడానికి అవకాశం కల్పించారని తమ దృష్టికి ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కారిస్తానని తెలిపారు. గ్రామంలో ముందుగా మంచి నీటి సమస్యలను ఒకొక్కటిగా ప్రజల సహకారంతో పరిష్కరిస్తామని, అన్ని వార్డుల్లో తాగునీటి కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని, వచ్చే వేసవి నాటికి గ్రామంలోని ప్రతి గల్లీలలో కుళాయిలు, బోర్లను ప్రజలకు నీటి కోసం ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో కృషి చేస్తామని పేర్కొన్నారు.





# యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు

## మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



....రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉంది పని జిల్లా కలెక్టర్ కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉంది.అక్టోబర్ 2025బిజనవరి 26 సంవత్సరానికి మన జిల్లాకు 12,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుందని రాష్ట్రానికి ప్రతి పాదానాలు పంపాము.డిసెంబర్ 30 నాటికి మెదక్ జిల్లాకు 12663 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. 8000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు ఇప్పటివరకు కొనుగోలు చేయడం కూడా జరిగింది.ఇంకా జిల్లాలో 4000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. జిల్లాలో మన అవసరానికి మించి యూరియా జనవరి కి కూడా రాబోతుందనీ రైతులు గమనించగలరు.రైతులు యూరియా దొరకదేమోనని ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

# చేగుంటలో జనవరి 2న జిల్లా స్థాయి రగ్బీ క్రీడాకారుల ఎంపిక

జనవరి 2 వ తేదీన చేగుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అండర్ 15 సెమీ టాకిల్, అండర్ 18 టాకిల్ రగ్బీ పోటీలు ఉన్నాయని రబ్బీ కోచ్ కర్ణం గణేష్ రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి ఒక సంయుక్త ప్రకటనలు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనవే క్రీడాకారులు, క్రీడాకారిణీలు జనవరి 2 వ తేదీ ఉదయం 9 గంటల వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం కు చేరుకోవాలని,క్రీడాకారులు తమ వెంట బోనాఫైడ్, ఆధార్ కార్డ్, టెన్త్ మెమో జిరాక్స్ కాపీలు, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని వారు తెలిపారు. అండర్ 15 లో పాల్గొనే క్రీడాకారులు, క్రీడాకారిణీలు 01-01-2011, 2012,2013 జన్మించిన వారు అర్హులని, అలాగే అండర్ 18 లో పాల్గొనే క్రీడాకారులు, క్రీడాకారిణీలు 01-01-2008, 2009, 2010 లో జన్మించిన వారు అర్హులని వారు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో సెలెక్ట్ అయినవారు సూర్యాపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.పూర్తి వివరాలకు 9666 632023,9573 296678970424 0345,8688355456నెంబర్లలో సంప్రదించగలరనీ తెలిపారు.

# బిజెపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం..

## నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని . గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పరిస్థితి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆరేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శంకర్రావు తో పాటు దాదాపు 50 మందికి పైగా మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బిజెపి నాయకులు కార్యకర్తలు వివరించాలన్నారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు విజయ్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డ్ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి కృష్ణ. బీజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ. నాయకులు సుధాకర్ అనిల్. అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితుడికి 5 రోజుల జైలు శిక్ష

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

సిద్దిపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వడ్లూరి బాబు అనే వ్యక్తి నీ కోర్టు లో హాజరుపరచగా గతంలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు. అప్పట్లో కోర్టు విధించిన చలానాను చెల్లించకపోవడమే కాకుండా, మళ్ళీ రెండోసారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం అతనికి 5 రోజుల జైలు శిక్ష విధిస్తూ బుధవారం రోజున తీర్పునిచ్చింది.ఈ సందర్భంగా సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, చలానాలు సకాలంలో చెల్లించాలని సూచించారు.

# ఘనంగా వీడ్కోలు

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు,నడింపల్లి వెంకట రామకృష్ణ రాజు, కాసుల ఉమా రెడ్డి నీ పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశానుసారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ బుధవారం రోజున పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేటమండల కేంద్రంలో బుధవారం సర్పంచ్ చల్మెటీ నరేందర్, చేతుల మీదుగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల గ్రూప్ మహిళలకు చీరలను అందిస్తున్నామని సర్పంచ్ ఎన్నికలలో ఎలక్షన్ కోడ్ ఉన్నందున కొంతమంది మహిళలకు చీరలు అందించలేమని మిగిలిన మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ విగ్రహం తొలగింపు గ్రామంలో ఉద్రిక్తత

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గ్రామ కచేరి శిథిలా వ్యవస్థలో ఉన్నందున గ్రామస్తుల గ్రామసభ తీర్మానం మేరకు కచేరిని తొలగించడం జరిగింది.ఈ నేపథ్యంలో గ్రామ నడిబొడ్డులో ఉన్నటువంటి సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తొలగించారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఎలా తొలగిస్తారని కొందరు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను గ్రామ సర్పంచిని నిలదీశారు.20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విగ్రహం అప్పటినుండి లేని ఇబ్బంది ఇప్పుడెందుకు కలుగుతుందని గ్రామస్తులు ప్రశ్నించాగా గ్రామ సర్పంచ్ విగ్రహాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో భద్రపరిచామని త్వరలో గ్రామస్తులు సమక్షంలో నేతాజీ విగ్రహాన్ని పున:ప్రతిష్ట చేస్తామన్నారు.


# ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్ పనులు ప్రారంభం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బుధవారం మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు, మల్కాజగిరి మాజీ ఎంఎల్ఏ హనుమంతరావు,ల సహకారంతో సి ఆర్ ఆర్ నిధులలో భాగంగా 12 లక్షల వ్యయంతో గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా సిసి రోడ్డు కు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో మైనంపల్లి హనుమంతరావు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి గ్రామంలోని ఎస్సీ కాలనీనుండి పోచమ్మ తల్లి ఆలయం వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉండి గ్రామాభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించేంతవరకు ప్రతి ఒక్కరూ తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రంగరాజ కిషన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, వార్డు సభ్యులు రాజేష్, రంగకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధస్సుకు సందడిగా మారిన పాఠశాల గణిత విన్యాసం రుచుల సంబరాలు

**కొండపాక మేజర్ న్యూస్.....**




మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం గణిత విన్యాసం రుచుల సంబరాలతో పాటు విద్యార్థులు దాగివున్న సృజనాత్మకత ను విద్యార్థులు చేసినటువంటి విన్యాసాలతో పాఠశాల ఆవరణలో సందడిగా మారిపోయింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గ్రామ సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్ పాల్గొన్నారు ముందుగా పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు విద్యార్థులు రూపొందించిన గణిత నమూనాలను ఆసక్తిగా పరిశీలించి క్లిష్టమైన గణిత సూత్రాలను తోటి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వారు ప్రదర్శించిన తీరును ఆమె అభినందించారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నడాక్టర్ వీరేందర్ సైకాలజిస్టమాట్లాడదు ఆత్మవిశ్వాసమే ఒక ఆయుధమని విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాన్ని ఎలా నిర్దేశించుకోవాలి ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి. సృజనాత్మకత హలో ఆలోచనలతో సమాజంలో ఎదగారి అనే అంశాలపై విలువైన సూచనలు విద్యార్థులకు అందించారు విద్యార్థులలో ప్రత్యేకంగా ఆకర్షించుకున్నాయి గణిత ప్రదర్శనలు పాటు ఏర్పాటుచేసిన ఫుడ్ బెస్ట్ సందర్శకులను ఆకర్షించాయి విద్యార్థినులు స్వయంగా తయారుచేసిన పోషకాహార విలువలు కలిగిన సాంప్రదాయ వంటకాలు వచ్చిన వారందరినీ నోరూరించాయి ఆహార శుభ్రత వద్ద న నిర్వహణలో విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించి పరినీతిని అతిథులు వారిని కొనియాడారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి ప్రయోగిస్తా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మంచి నైపుణ్యం నాయకత్వ లక్షణాలు సహకార ఆత్మవిశ్వాసం టెంపుల్ ఉంటాయని విద్యార్థులకు సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని పాఠశాల ఎల్లప్పుడు ప్రాథమిక ఇస్తుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వారసభ్యులు పాఠశాల సిబ్బంది నీ హారతి కనకయ్య అభినందించు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులను పాల్గొన్నారు

# చేర్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాయిల్ హెల్త్ కార్డ్, మట్టి నమూనా అవగాహన సదస్సు

**చేర్యాల మేజర్ న్యూస్** ...చేర్యాల మండల కేంద్రం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ కార్డ్, మట్టి నమూనా సేకరణ సంబంధించి అవగాహన సదస్సు ఒకరోజు ఓరెంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా మోడల్ స్కూల్ ముస్త్యాల , రెసిడెన్షియల్ స్కూల్ చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో గల రెండు రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు సాయిల్ హెల్త్ కార్డ్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు .ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే 80% విద్యార్థులు రైతు కుటుంబం నుండి వచ్చిన విద్యార్థులు కాబట్టి , వారికి వ్యవసాయానికి సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డు ఉపయోగం, సాయిల్ హెల్త్ ఏ విధంగా కాపాడుకోవాలి, సాయిల్ హెల్త్ కార్డు ద్వారా ఎరువులు ఏ విధంగా వాడాలి మరియు వాతావరణ సమతుల్యత మరియు మట్టి ప్రాముఖ్యత కాకుండా అధిక ఎరువుల వాడకుండా నివారించుట కొరకు విద్యార్థులతో స్థానిక వ్యవసాయ డివిజన్ అధికారి రాధిక మేడం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనక్షేత్రము తోర్నాల నుండి డాక్టర్ పల్లవి, స్థానిక వ్యవసాయ డివిజన్ అధికారి రాధిక . మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ , విస్తరణ అధికారులు రవళి, ప్రవీణ్ కుమార్ ,సంబంధిత ప్రిన్సిపాల్లు , ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు..

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**



జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం రోజున ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని అన్నారు. విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలు ఎంచుకొని వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని హరీష్ రావు కోరారు. ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని అన్నారు..2025 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ,2026లోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ మరొక్కసారి అందరికీ " హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ.

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం ఎస్సీ గ్రాండ్స్ కింద 15 లక్షలు మంజూరు అయినందున సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాం అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రం అభివృద్ధికి ఏ ఫండ్స్ అవసరమున్న సహాయక సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య రెడ్డమైన రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరు శ్రీనివాస్ రెడ్డమైన రవి సత్యం గౌడ్ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వర్గం మల్లేశం మృతి పట్ల నివాళులర్పించిన ప్రముఖులు



**చేర్యాల** : మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీడీ టేకేదార్ స్వర్గం మల్లేశం (60) మంగళవారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించాడు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ బుధవారం రాజకీయ పార్టీల ప్రముఖులు, జర్నలిస్టులు, పద్మశాలి సంఘం నాయకులు పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, రాంపూర్ సర్పంచ్ శెట్టె కొమురయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, ప్రముఖులు జర్నలిస్టులు తుంగ పవన్ కుమార్, అందే అశోక్, అందే నాని బాబు, అనుముల నర్సిరెడ్డి, పల్లె కనకయ్య, జంబుల వెంకట్ రెడ్డి, నర్సింగరావు, బాలరాజు,హైమద్, అంజయ్య,భాస్కర్,శేఖర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కను పెంచుతున్న వ్యక్తి అరెస్ట్.

**...కుకునూరుపల్లి/మేజర్ న్యూస్**

అద్దె ఇంట్లో గంజాయి మొక్కను పెంచుతున్న వ్యక్తిని కుకునూరుపల్లి పోలీసులు అరెస్టు చేశారు.గజ్వేల్ ఏసిపి నర్సింలు కేసు యొక్క వివరాలను వెల్లడించారు. రాఖీబుల్ తండ్రి అలీహాసన్ (35) నివాసం వెస్ట్ బెంగాల్, బతుకు తెరువు కోసం కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో గత ఆరు సం, నుండి చీర బోయిన మంగమ్మ ఇంట్లో ఒక రూమును అద్దెకు తీసుకొని నివసిస్తున్నాడు. హైదరాబాద్లో గుర్తుతెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి తాగేవాడు. గంజాయి విత్తనాలను అద్దెకు ఉంటున్న ఇంటి వెనకాల కాళీ స్థలంలో పెంచుతున్నాడు. నాలుగు నెలల నుండి పెంచుతున్న చెట్టు నుండి ఆకులను ఎండబెట్టి సిగరెట్లు వేసుకుని తాగుతున్నాడు. బుధవారం నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు గంజాయి మొక్కను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపామని పోలీసులు తెలిపారు.

# సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలపై పోలీసుల హెచ్చరిక.

**చేర్యాల మేజర్ న్యూస్**

....సోషల్ మీడియా వేదికగా ఎవరైనా సరే ఇతరులపై వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని చేర్యాల సీఐ ఎల్.శ్రీను స్పష్టం చేశారు. సోషల్ మీడియాను బాధ్యతతో వ్యక్తిగత జీవితాలపై దాడులు, అభ్యంతరకర పోస్టులు, ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ చట్టాలు, ఐటీ యాక్ట్ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడే అంశాలపై ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.ప్రజలు ఎలాంటి పుకార్లు నమ్మకుండా, అభ్యంతరకర కంటెంట్ను షేర్ చేయకూడదని. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.



# గ్రామంలో నీటి సమస్య లేకుండా పూస బాధ్యత నాది సర్పంచ్ బూర్గుల మానస సురేందర్రావు

కొండపాక మేజర్ న్యూస్....



.కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో కీర్తిశేషులు బూర్గుల యాదమ్మరావుసేవ సమితి అధ్యక్షులు బూర్గుల సురేందర్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత మంచినీటి పథకాన్ని బుధవారం వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు ఉచిత మంచి నీరు కార్యమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యమానికి సర్పంచ్ మానస సురేందర్ రావు , ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యులు హాజరై కొబ్బరికాయ లు కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మానస సురేందర్ రావు మాట్లాడుతూ రాజకీయం లో ముందుకు సాగడానికి అత్త మామలు సర్పంచ్ గా వీఁజ లు గా చేసిన పనులే ఆదర్శమన్నారు వారి ఆశయాలను కొనసాగిస్తూ సర్పంచ్ గా గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఎల్లవేళలా పనులు చేస్తామన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన వవిధంగా ఐదు సంవత్సరాల పాటు ప్రజలందరికీ ఉచిత మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ ముందుంటానని తనకు తోడ్పాటు అందిస్తున్న పాలకవర్గ సభ్యులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమ్ముల పరశురామ్ ~ావీజ డైరెక్టర్ పెరుగు తిరుపతి పంచాయతీ కార్యదర్శి నర్సింలు వార్డు సభ్యులు వజ్రమని రాజు,శ్రావణిరాజు,బాబు,కావ్య రవి,కరుణాకర్,బాస్కర్,ముత్యం రావు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## - చదువు, భోజనం విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

గజ్వేల్, మేజర్ న్యూస్ :



గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం పాఠశాలలో అన్నం, ఆలుగడ్డ టమాటా, పాలకూర పప్పు, గుడ్డు చేసినట్లుగా వంట సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. భోజనం విద్యార్థులకు రెండు రకాల కూరలు ఒకే సారి ప్లేట్లో వెయ్యాలని విద్యార్థులకు ఏది నచ్చితే ఆ కూరతో తింటారని వంట సిబ్బందిని ఆదేశించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు రోజు విద్యార్థుల హాజరు ప్రకారం అన్నం, కూరలు సరిపడినంత చేయాలని ఆదేశించారు. పాఠశాలలలో కామన్ డైట్ మెనూ పాటించాలని విద్యార్థులకు పౌష్టికాహారం రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థికి సైతం అన్నం కూరలు సరిపోకపోతే సహించేది లేదని హెచ్చరించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు చదువు, భోజనం వంట సిబ్బంది భోజనం విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కిషన్ అకాల మరణం బాధాకరం

## దుబ్బాక ఆత్మకమిటీ చైర్మెన్ గాంధారి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి

**తొగుట :** మండలంలోని లింగాపూర్ కు చెందిన యువ నాయకుడు వేముల కిషన్ (42) అకాల మరణం బాధాకరమని,దుబ్బాక ఆత్మకమిటీ చైర్మెన్ లింగాపూర్ సర్పంచ్ గాందారి లత నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. వేముల కిషన్ మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుకు గురై ఇంట్లోనే ఆకస్మికంగా మరణించారు. అయన మరణ వార్త తెలుసు కొని లింగాపూర్ లో ఆయన భౌతిక కాయనికి నివాళు లు అర్పించి వారి కుటుంబీకులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కిషన్ మరణంతో భార్యసంధ్య, కుమార్తె కీర్తన, కుమారులు శ్రీకర్, యశ్వంత్, తల్లి కళావతి లు అనాధలయ్యారు.. పరామర్శించిన వారిలో నాయకులు తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి, సీనియర్ జర్నలిస్ట్ అల్వాల కృష్ణ,ఉప సర్పంచ్ గౌస్ నాయకులు గాందారి సురేందర్ రెడ్డి,చిక్కుడు స్వామి, జీడిపల్లి స్వామి,కనకయ్య,మేకల ఆంజనేయులు,మహేష్,భాను,నరేష్ తదితరులు ఉన్నారు.....

# ఎస్ ఐ హరీష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుబ్బాక మేజర్ న్యూస్

అక్బర్ పేట భూంపల్లి ఎస్ ఐ హరీష్ గౌడ్ కు జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ బేగంపేట సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతారం ప్రతాప్ బాల్తే వెంకటేశం ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి భూంపల్లి భీం రావు దేవర మైపాల్ యాదవ్ తిప్పన బోయిన స్వామి దమ్మగోని అంజా గౌడ్ దమ్మగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులపంపిణీ

బెజ్జంకి,మేజర్ న్యూస్:

మండల పరిధిలోని దాచారం గ్రామంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ బైర మానస బుధవారం ప్రారంభించారు.అనంతరం పశువైద్యాధికారి హరిత ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మానస మాట్లాడుతూ జీవాలకు సీజనల్ వ్యాధులు రాకుండా ప్రభుత్వం చేపట్టిన ఉచిత నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని మూగజీ వాల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పంచాయతీ కార్యదర్శి సురేష్,ఉప సర్పంచ్ బాలనర్స్,కాంగ్రెస్ నాయకులు బైర రాజేందర్,వార్డు సభ్యులు, గోపాలమిత్ర పశు వైద్యుడు బొడిగ సతీష్,జీవాల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని సన్మానించిన సుధాకర్ గుప్త గజ్వేల్,

మేజర్ న్యూస్ :



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు కొమురవెల్లి సుధాకర్ గుప్తా మాట్లాడుతూ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూతురు ఆంక్ష రెడ్డి చిన్న వయసులో డిసిసి అధ్యక్షురాలుగా ఎన్నికవడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి రాష్ట్ర ఉపాధ్యాక్షురాలుగా సేవలు అందిస్తూ ఇటీవల డిసిసి అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ.

కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...

కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం ఎస్సీ గ్రాండ్స్ కింద 15 లక్షలు మంజూరు అయినందున సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాం అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రం అభివృద్ధికి ఏ ఫండ్స్ అవసరమున్న సహాయక సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య రెడ్డమైన రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరు శ్రీనివాస్ రెడ్డమైన రవి సత్యం గౌడ్ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మిరుదొడ్డి,మేజర్ న్యూస్

రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని జిల్లాలో సరిపడినన్ని యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ హైమావతి రైతులకు సూచించారు.బుధవారం రోజున మండల పరిధిలోని అల్వాల గ్రామంలోని రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రైతులకు యాసంగి సీజన్ లో ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా పగడ్బందిగా ప్రణాళిక ప్రకారం అన్ని సెంటర్ లలో యూరియా బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని రైతులు పాసు బుక్ తీసుకుని వచ్చి యూరియా కార్డులను తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఒక ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చెయ్యాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. కౌలు రైతులు సైతం అధైర్య పడవద్దని సూచించారు. వ్యవసాయ క్షేత్ర పట్టేదర్ పాస్ బుక్ లేదా జిరాక్స్ తీసుకువస్తే యూరియా అందిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న యూరియా కొరత కథనాలను నమ్మవద్దని ప్రతి రైతుకు యూరియా అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి మల్లేశం తో పాటు ఏఈఓ లు తదితరులు ఉన్నారు.



# అసెంబ్లీలో యూరియా పై ప్రభుత్వంను నిలదీసిన.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..



దుబ్బాక నియోజకవర్గం కు 10వేల మెట్రిక్ టన్నుల యూరియా...లి రైతులు అధైర్య పడొద్దు సరిపడా యూరియా అందిస్తామని భరోసా...దుబ్బాక మేజర్ న్యూస్...యూరియా కష్టాలపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన పోరాటం ఫలించిందని.వర్షాకాలం లో యూరియా కష్టాల మూలంగా రైతుల కష్టాలను ఎమ్మెల్యే అసెంబ్లీ లో కళ్ళకు కట్టినట్లు ప్రభుత్వ నిర్లక్ష్యం ను ఎండగట్టారు.ఎమ్మెల్యే వ్యాఖ్యలు ప్రభుత్వం ను మేల్కొలిపింది.దుబ్బాక నియోజకవర్గం లో యూరియా కష్టాలను చెక్ పెట్టడానికి వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పందించారని తెలిపారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో ఫోన్ లో యూరియా సమస్యలపై మంత్రి ఆరా తీశారు.ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో రైతులకు యూరియా సమస్య తీరనుందన్నారు.రైతన్నలూ యూరియా విషయంలో అధైర్య పడొద్దనిఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు.యూరియా విషయంలో రైతులు అధైర్య పడవద్దు అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులకు సూచించారు.. పూర్తిగా వ్యవసాయ నియోజకవర్గమైన దుబ్బాకలో యూరియా కష్టాలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందన్నారు. స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు 10వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.రైతులు ఆందోళన చెందవద్దని బ్లాక్ మార్కెట్లో యూరియా తీసుకోవద్దని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడటం జరిగిందని యూరియా కోసం డీలర్లు డీ డీ లు తీసుకోవాలని వ్యవసాయ అధికారులతో మమేకమై యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. యూరియా దొరకదు అనే భయం తో తీసుకున్న వారే తీసుకొని స్థాక్ పెట్టుకోవద్దని యూరియా అందిస్తామని తెలిపారు.

# ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**




గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో మున్సిపాలిటీ సంబంధించిన ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...100 శాతం ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ఆయా వార్డుల వారిగా బిల్ కలెక్టర్ లు, సూపర్ వైజర్ లు, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న వారిపైన దృష్టి సారించి ఒక్క ప్రాంతంలోనే ఓటు హక్కు కల్పించేలా వెరిఫై చెయ్యాలని ఆదేశించారు. ప్రతి రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్ లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలకిషన్ ను ఆదేశించారు.

# పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు....



## మద్దూర్ ఎస్సై ఆసిఫ్....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని మద్దూర్ ఎస్సై ఆసిఫ్ అన్నారు. బుధవారం మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ వద్ద పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో రాజ్యాంగం కల్పించిన పౌరుల హక్కులకు భంగం కలిగించకూడదని సూచించారు. మూఢనమ్మకాలు అంటరానితనం కులమత వర్గ బేధం ఎలాంటి వివక్షత చూపకుండా అందరిని సమానంగా చూడాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించరాదని భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టి గ్రామానికి వచ్చిన ఎస్సై ఆసిఫ్ ను నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఉప సర్పంచ్ బియ్య రమేష్, వార్డు సభ్యులు మహేష్, ఎర్ర బచ్చల శ్రీకాంత్, అంకం సోమశేఖర్, జాజాల స్రవంతి రాజు, బోడ పట్ల నరేష్, శివరాత్రి సుమలత సంపత్, కడవేరు మహేశ్వరి మల్లారెడ్డి, జిపిఓ రాజేందర్, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని జాలపల్లి గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ బుధవారం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ వరలక్ష్మి సాగర్ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి కుమార్, పలువురు వార్డు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు నట్టల మందుల పంపిణీ.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో బుధవారం గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై జీవాలకు నట్టల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత నట్టల మందులను గొర్రెల, మేకల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బైరాన్ పల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సాజిద్ అలీ, ఉప సర్పంచ్ టి సిద్దులు, వార్డు సభ్యులు రాజు, మనోజ్, రమేష్, లలిత, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ దేవునూరి దేవదాస్, బిఆర్ఎస్ నాయకులు రమేష్, పరపతి సంఘం అధ్యక్షులు బర్మా కనకయ్య, కుల సంఘం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు.

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



మండల పరిధిలో లకుడారం గ్రామ శివారులోని రాజీవ్ రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే రోడ్డు గుంతల మయం కావడంతో బస్సులు ట్రాక్టర్లు టూవీలర్ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.విషయం తెలుసుకున్న నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శిల్పా నర్సింలు తన సొంత డబ్బులతో రాజీవ్ రహదారి నుండి కాకులగడ్డ వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో సొంత ఖర్చులతో రోడ్డు పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా భారీ మెజారిటీతో నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వార్డు నెంబర్ దేవి నరసింహులు కనుగుల కళ కరుణాకర్ రాచకొండ లావణ్య బిక్షపతి ప్రమీల శ్రీనివాస్ సంతోష్ కిషన్ రమేష్ తదితరులు ఉన్నారు.

# గొర్రెలుమేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం.

**. దుబ్బాక మేజర్ న్యూస్...**



అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామంలో బుదవారం రోజున తెలంగాణ ప్రభుత్వ పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోనపురం పద్మ తో పాటు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులు దొడ్ల హరికృష్ణ గౌడ్ బండమీది క్రాంతి గవ్వల బుజ్జి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.గ్రామంలో గొర్రెలు మేకల పెంపకంపై ఆధారపడిన రైతులు కాపరులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పశువులకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేయించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి రైతుల ఆర్థిక భారం తగ్గుతుందని గ్రామ పాలకవర్గం పేర్కొంది.గ్రామ అభివృద్ధిలో భాగంగా పశు సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలకు చేర వేయడమే తమ లక్ష్యమని గ్రామ సర్పంచ్మాధవనేని భాను ప్రసాద్ తెలిపారు.

# తెలంగాణ అసెంబ్లీలో బి ఆర్ ఎస్ శాసన సభాపక్ష ఉప నేతగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును నియమించిన సందర్భంగా...హృదయ పూర్వక అభినందలు తెలియజేసిన.. లి దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి..

**దుబ్బాక మేజర్ న్యూస్..**

.ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడే నాయకుడిగా సభా వ్యవహారాల్లో అపార అనుభవం కలిగిన హరీష్ రావును శాసన సభ పక్ష ఉప నేతగా నియామకం ద్వారా అసెంబ్లీలో బి ఆర్ ఎస్ గళం మరింత బలంగా ప్రభావవంతంగా వినిపించనుందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.